


మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
శనివారం । 22 । జూలై । 2023 । పేజీలు : 9


# వరదల్ని ఎదుర్కొందాం

**అధికారులకు మంత్రి పువ్వాడ దిశ నిర్దేశం – గోదావరి ప్రవాహం పరిశీలన**
**భద్రాచలంలో మకాం వేసిన పువ్వాడ – ముంపు ప్రాంతాల్లో పర్యటన**
**తగ్గుముఖం పట్టిన గోదావరి**



**ఖమ్మం, జూలై 21(మనం బ్యూరో) :** గోదావరి వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొందామని అధికారులకు మంత్రి పువ్వాడ దిశ, నిర్దేశం చేశారు. ముంపు బాధితులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లూ రావొద్దని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు అందుకున్న మంత్రి పువ్వాడ గురువారం ఉదయం భద్రాచలం చేరుకున్నారు. వరద పరిస్థితిని కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై వరదల ఎదుర్కొనేందుకు సిద్ధం చేశారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఏ ఏ శాఖల అధికారులు ఏఏ పనులు చేయాలో వివరించారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ వరదలను ఎదుర్కొందామని భరోసా కల్పించారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని, యంత్రాంగం అన్ని ఏర్పాట్లలో ఉందంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం అనేక ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు.

**తగ్గుముఖం పట్టిన గోదావరి**

గురువారం ఉధృతంగా ప్రవహించిన గోదావరి శుక్రవారం కాస్త తగ్గుముఖం పట్టింది. గురువారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. శుక్రవారం ఇంకా ప్రవాహం పెరుగుతుందని అందరూ భావించినా తగ్గుముఖం పట్టడం గమనార్హం. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి తగ్గుతూ వచ్చింది. శుక్రవారం ఉదయం 7 గంటలకు 43.09 అడుగులు ఉంది. అక్కడ నుండి నిలకడగా ప్రవహించింది. ఉదయం 10 గంటలకు 43.07 అడుగులకు నీటిమట్టం తగ్గింది. రాత్రి ఏడు గంటలకు 41.04 అడుగులకు చేరుకుంది. రాత్రి 9 గంటలకు 40.07 అడుగులకు తగ్గింది.

# పునరావాస కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సౌకర్యాలు పరిశీలన – నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశం**





**భద్రాచలం, జూలై 21(మనం న్యూస్) :** వరద ముంపు తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రంలో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం రాత్రి నన్నపనేని మోహన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి 44.30 గంటలకు వచ్చినప్పటి భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీకి నీరు చేరినట్లు చెప్పారు. కొత్తకాలనికి చెందిన 29 కుటుంబాలకు చెందిన 90 మందిని పునరావాస కేంద్రానికి తరలించినట్లు చెప్పారు. వీరిలో 40 మంది మహిళలు, 38 మంది పురుషులు 12 మంది బాలబాలికలు ఉన్నట్లు తెలిపారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి తక్షణ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీటి తరలింపును పరిశీలించారు. నీటి తరలింపుతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేయాలని, ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

# మారని కాంగ్రెస్ తీరు..

**ఒక్క పదవికి ఇద్దరు అధ్యక్షులుగా చలామణి..**
**ఒకరు రేణుక వర్గం మరొకరు పోదెం వర్గం**
**పార్టీని చిన్నాభిన్నం చేసిన నాయకులు**
**ఒక వర్గానికే ప్రాధాన్యమిస్తున్న పొంగులేటి వర్గం**



**మణుగూరు జూలై 21 (మనం న్యూస్) :** ఎక్కడైనా ఒక్క పదవికి ఒకరే అధ్యక్షులు ఉంటారు. ఒకరి తర్వాత మరొకరు ఆ బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ విచిత్రం ఏమిటంటే మణుగూరు మండల కాంగ్రెస్ లో ఇద్దరు నాయకులు మండల అధ్యక్షులుగా చలామణి అవుతున్నారు. ఒకరు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి వర్గం అయితే మరొకరు భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య వర్గం. వీరిద్దరి గ్రూపు రాజకీయాల వలన మణుగూరు కాంగ్రెస్ పార్టీ చిన్నాభిన్నమైంది. ఐక్యతగా ఉండి పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసే దిశగా ముందుకు సాగవలసిన నాయకులు పదవులే పరమావధిగా గ్రూపు రాజకీయాలు చేస్తుండడంతో పార్టీని అంటి ముట్టనట్టుగా తిరుగుతున్నారు కొందరు సీనియర్ నాయకులు. వీరిద్దరి వింత పోకడ వలన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు సైతం మణుగూరులో పర్యటించేటప్పుడు ఎవరిని కూడా పట్టించుకునే పాపాన పోవడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ మణుగూరులో చాలా బలహీన పడిందని చెప్పుకోవచ్చు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి గ్రూపు రాజకీయాలు ఉండడం పార్టీకి మరింత నష్టం కలిగే అవకాశాలు లేకపోలేదు.

**మండల అధ్యక్షుడా..? బీఆర్ఎస్ కోవర్ట్..!**

కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడిగా చలామణి అవుతూ బీఆర్ఎస్ నాయకులతో టచ్ లో ఉంటున్నారని వారు ఇచ్చే ఆదేశాల ప్రకారమే పార్టీని నడిపిస్తున్నారని ఆరోపణలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా స్థానిక ఎమ్మెల్యే రాత్రి వేళలో అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా ఇంటికి వెళ్లి మరి కేక్ కట్ చేసిన సందర్భాలు లేకపోలేదు. అప్పటినుండి అతనిపై బిఆర్ఎస్ కోవర్ట్ అనే ముద్ర పడింది. ఆ సమయంలోనే ఆయన్ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నామని జిల్లా నాయకులు ఓ కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయనను సస్పెండ్ చేసే హక్కు జిల్లా అధ్యక్షులకు లేదని మెలిక పెట్టి ఇప్పటికీ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నాడనే ఆరోపణ ఉంది. ఇలాంటి నాయకత్వ లోపాలు సాధారణమే అయినప్పటికీ గ్రూపు రాజకీయాలు పార్టీకి మరింత చెడ్డ పేరు తీసుకువస్తున్నాయి. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు సమస్యలపై నాయకులకు 2లో..

# ప్రభుత్వ వైఫల్యమే మణిపూర్ ఘటన

## వామపక్ష మహిళా సంఘాల మానవహారం



**ఖమ్మం, జూలై 21 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలకు కారణమని వామపక్ష మహిళా సంఘాల నేతలు ఆరోపించారు. మూడు నెలలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నా మోడీ సర్కార్ పట్టించుకో లేదన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో వామపక్ష మహిళా సంఘాల ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించి మణిపూర్ మహిళలకు సంఘీభావాన్ని, చేష్టలుడిగి చూస్తుండిన సర్కార్కు నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగించి, మానభంగం చేసి చంపేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పాసిస్టు విధానాలు పెరిగిపోతున్నాయని వారు ఆరోపించారు. చిన్న రాష్ట్రంలో రెండు జాతుల మధ్య సమస్యకు పరిష్కారం చూపలేని ప్రధాన మంత్రి ఇకనైనా గొప్పలు చెప్పుకోవడం మాని తన వైఫల్యాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలన్నారు. సమస్య ఏదైనా మహిళలే సమిధులవుతున్నారని వారు ఆరోపించారు. మణిపూర్ అల్లర్లను తక్షణం నిలుపుదల చేయాలని, మహిళలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య (ఎన్ఎస్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, ఐద్వా నాయకురాలు మాచర్ల భారతి, పివోడబ్ల్యూ నాయకురాలు ఝాన్సీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు తాటి నిర్మల, సీతామహాలక్ష్మి, రాంబాయి, నాగమణి, ఐద్వా నాయకులు బుగ్గవీటి సరళ, బండి పద్మ, పీవోడబ్ల్యూ నాయకులు ఆవుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు

# బట్టుపల్లి ,రేగళ్ల ,గ్రామాలలో వైద్య శిబిరం...

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి..

## వైద్యాధికారి డాక్టర్ మధు





**కరకగూడెం, జూలై 21(మనం న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ఆరోగ కేంద్రం భట్టు పల్లి, రేగల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పడిగాపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ కె. మధు ఆధ్యర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరం 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. ఇందులో ముగ్గురికి జ్వరం ఉన్నవారిని గుర్తించి, ఆర్ డి టి పరీక్ష కూడా చేసి రక్త పూరలు సేకరించడం జరిగింది. పాజిటివ్ ఆర్ డి టి వచ్చిన ఒక్కరికి ఏ సి టి కిట్ కూడా అందజేశారు. అలాగే గ్రామంలో ఇంటింటిని సందర్శించి యాంటి లార్వల్ ఆపరేషన్ కూడా చేయడం జరిగింది అని ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నీరు నిల్వ వున్న, లార్వా ఉన్న కంటైనర్లను తొలగించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, ఇంటి చుట్టూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులు కు వైద్యాధికారి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. కె. మధు ఎంపిఓ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామపంచాయితీ కారద్శ శ్రీకాంత్ అంగన్ వాడీ టీచర్స్, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్స్, ఆశాలు, హెల్త్ విజిటర్ భద్రమ్మ పాల్గొన్నారు.

# మారని కాంగ్రెస్ తీరు..

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకోవాలంటే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా కార్యాలయం లేకుండా పోవడం విశేషం.

**ఒక వర్గానికే ప్రాధాన్యమిస్తున్న పొంగులేటి వర్గం**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గూటికి చేరడంతో స్థానికంగా పార్టీకి మరింత బలం చేకూరుందని కాంగ్రెస్ అభిమానులు భావిస్తున్నారు. అయితే స్థానిక వర్గ పోరు ఉన్నప్పటికీ అందరి మమేకం చేసుకొని పోయే దిశగా పొంగులేటి వర్గం అడుగులు వేయట్లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని బలోపేతం చేసేందుకు సీనియర్లను కలుపుకొని పోవడం లేదనే అపవాదులు కూడా ఉన్నాయి. వీరి గ్రూపుల నడుమ రెండు పార్టీ కార్యాలయాలు ఏర్పడ్డాయి. దీంతో సరైన కార్యాలయం లేకపోవడంతో కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఎక్కడికి వెళ్లాలో తెలియక సాతమతమవుతున్నారు. ఈ సమయంలో పొంగులేటి వర్గానికి సంబంధించిన నాయకులు చొరవ తీసుకొని పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను ఒకే కార్యాలయంలో జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ అభిమానులు కోరుతున్నారు.

# ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే హరిప్రియ పర్యటన

**ఇల్లందు జూలై 21 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ శుక్రవారం ఇల్లందు మండల పరిధిలోని వర్షాభావం వల్ల ముంపుకు గురవుతున్న ప్రాంతాలను పరిశీలించారు. వాగులు, వంకలు, పొంగిపొరటం వల్ల రహదారులు మూసుకుపోయి నానా అవస్థలకు గురవుతున్న ప్రాంతాలలో తాను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ ప్రాంతంలోని ఏజెన్సీ ప్రాంతాలలో రైతులు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించినట్లు తెలిపారు. మామిడి గుండాల గ్రామపంచాయతీ మేడికుంట వాగు పొంగి పొర్లి మేడికుంట నుండి రామచంద్రాపురం వెళ్లే రహదారి రాకపోకలు పూర్తిగా దెబ్బ తినడంతో రాకపోకలు స్తంభించాయని స్థానిక సర్పంచ్ కుంజ కృష్ణ రైతులతో కలిసి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్. పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మేడి కుంట రామ చంద్రాపురం రహదారి పూర్తిగా దెబ్బతినగా ప్రతీ వర్షాకాలంలోపునరావృతమవుతున్న సమస్య కాబట్టి గతంలోనే ఈ రహదారికి సంబంధించి నిర్మాణ పనులను గురించి సెక్రటేరియట్ లో ఫైల్ సమర్పించినట్లు తెలిపారు. అతి కొద్దిరోజుల్లోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంజ కృష్ణ , మండల వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, మండల కో ఆప్షన్ ఘాజి , బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు సూర్నపాక ప్రభాకర్ ,






ఇల్లందు మండల ఇంద్ర నగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్ , మామిడి గుండాల డి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్ , బి ఆర్ ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి హుస్సేన్ , స్థానిక నాయకులు, రైతులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# చినుకు పడితే చిత్తడే..

**ముదిగొండ, జూలై 21(మనం న్యూస్) :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లు చెరువుల తలపిస్తున్నాయి. మరోపక్క సిసి రోడ్ లేని రహదారులు చిత్తడి చిత్తడిగా ఉన్నాయి. దీంతో వాహనదారులు పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎస్బిఐ కార్యాలయం ఎదుట చెరువును తలపించే రోడ్లు నీటితో నిండి ఉన్నాయి. ఎస్బిఐ పక్కన సందులో రోడ్డు మొత్తం గేదెల వల్ల చిత్తడి చిత్తడిగా మారిపోయాయి. అట్నుంచి ఎవరు వచ్చినా జారిపడే అవకాశం ఎక్కువగా ఉండటంతో ఆ దారి నుండి రావడం తగ్గిపోయింది. అనేకమార్లు స్థానిక అధికారులకు సర్పంచులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.







# మహిళలకు రక్షణేది...?

**–మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి**
**– జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య**
**– సభ్య సమాజం తల దించుకునేలా బిజెపి విధానాలు**
**– నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**
**– జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం**



**ఖమ్మం, జూలై 21(మనం న్యూస్) :** బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని మణిపూర్ సంఘటన ఇందుకు నిదర్శనమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. మణిపూర్ లో జరిగిన సంఘటనకు నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం వద్ద మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మణిపూర్ లో ఇద్దరు మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన సంఘటన యావత్తు దేశాన్ని కలిచి వేసిందని కానీ మోడీ మాత్రం కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా జరుగుతున్న అల్లర్లను కేంద్ర ప్రభుత్వం అదుపు చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదని మోడీ ప్రభుత్వ చేతకాని తనానికి ఈ ఘటన నిలువుటద్దం అని హితవు పలికారు. మణిపూర్ లో పర్యటించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇంపాల్లో చర్చి భవనాలను తగల బెట్టినా తప్పు బట్టకపోవడం పట్ల ఈ అల్లర్లకు బిజెపి యే ఉసిగొల్పిందనేది స్పష్టం అవుతుందని అన్నారు . వెంటనే మణిపూర్ ముఖ్యమంత్రి ని బర్తరఫ్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..బిజెపి విధానాలు సభ్య సమాజం తల దించుకునే విధంగా ఉన్నాయని అన్నారు. మణిపూర్ లో జరుగుతున్న క్రైస్తవ వ్యతిరేక హింసకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అధికారులు మద్దతు ఇస్తున్నారని స్వయంగా మిజోరం బీజేపీ ఉపాధ్యక్షుడే తన పదవికి రాజీనామా చేశాడని అన్నారు. బిజెపి కులం, పేరుతో మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తుందనడానికి మణిపూర్ సంఘటన ఉదహరణ అని అన్నారు. ఇద్దరు మహిళలను విచక్షణా రహితంగా అర్ధ నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన ఘటన జరిగి 75 రోజులు గడుస్తున్నా కేంద్ర ప్రభత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు.పార్లమెంట్ లో సైతం మోడీ ఆ ఘటన పై స్పందించక పోవడం సిగ్గు చేటని అన్నారు. వెంటనే మణిపూర్ ఘటనపై విచారణ చేపట్టి మణిపూర్ ముఖ్యమంత్రి ని బర్తరఫ్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంజీవ రెడ్డి భవనం నుండి పాత బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, కొంగర జ్యోతిర్మై, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప,జిల్లా ఉపాధ్యక్షురాలు దివ్య, జిల్లా మహిళా సెక్రటరీ భానోత్ వినోద, సెక్రటరీ ఏలూరి రజినీ, కొత్తపల్లి పుష్ప, స్వరూప, లక్ష్మి, రేవతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవి,ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు శంకర్, సేవాదళ్ నగర అధ్యక్షుడు గౌస్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులను కొనసాగించాలి

**-ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌నీ భర్తరఫ్ చేయాలి**
**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తుడుం ప్రవీణ్ డిమాండ్**
**-డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కి వినతి**



**ఖమ్మం, జూలై 21(మనం న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులను కొనసాగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిటల్ ని వెంటనే రాష్ట్రప్రభుత్వం భర్తరఫ్ చేయాలని, తొలగించిన గెస్ట్ అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ అధ్యాపకులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఖమ్మం కలెక్టరేట్ సముదాయంలో ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబుకి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం జరిగిన డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను అర్ధాంతరంగా విద్యాసంస్థల మధ్యలో వారిని తొలగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదని ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పైన గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో క్లాసులు జరగడంలేదని గెస్ట్ అధ్యాపకులకు రెన్యువల్ ఆర్డర్ రాకపోయినా గత రెండు నెలల నుంచి కళాశాలలో విద్యార్థుల్ని అడ్మిషన్లు చేర్పిస్తూ క్లాసులు తీసుకుంటూ జీతాలు సంవత్సరాల తరబడి ఆపిన పేద విద్యార్థుల కోసం వారు కృషి చేస్తున్నారని వారన్నారు. అలాంటివారిని ఇలా మధ్యంతరంగా ఇంటర్మీడియట్ కమిషనర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని వారిని తొలగించి ఆధ్యాపకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, జీవో నెంబర్ 1465 ప్రకారం ఏ ఉద్యోగిని అయినా అర్ధాంతరంగా మధ్యలో తీసివేయడం అనేది లేదని,అయినా కమిషనర్ పాతవారిని కొనసాగించాలనే ఆలోచన చేయకుండా వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం సరైంది కాదని తెలిపారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1654 మంది గెస్ట్ అధ్యాపకుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా లెక్చరర్ పోస్టుల్ని క్రియేట్ చేసి కొత్తవారికి కూడా అవకాశం కల్పించాలని, ఇలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ అధ్యాపకులు జీవితాలతో ఆడుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిటల్ ని వెంటనే భర్తరఫ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అతిథిదేపక్కను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు షేక్.పర్వీన్, గడ్డం.విజయ్ ఎర్ర.సాయి కొచ్చర్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం రాయల ఆర్థిక సహాయం



**తిరుమలాయపాలెం, జూలై 21 (మనం న్యూస్) :** మండలంలోని బచ్చోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు 20 వేల వేల రూపాయలు ఇస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులిపాలకుల సుధాకర్, పులిపాలకుల రమేష్, పులిపాలకుల లింగయ్య,ఏరుకలి గోవర్ధన్,ఏరుకుల లింగయ్య, శ్రీశైలం, ఏలందర్, నాగరాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు

# మణిపూర్ దుర్మార్గానికి ప్రధాన మంత్రిదే బాధ్యత

**టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు**



**తిరుమలాయపాలెం, జూలై 21 (మనం న్యూస్):** మణిపూర్ లో కుక్ గిరిజన మహిళలపై సాముహిక అత్యాచారం జరిపి, వారిని నగ్నంగా ఊరిగించిన ఘటనకు బిజేపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలే భాధ్యత వహించాలని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పేర్కొనానరు. స్వాతంత్ర్యం వచ్చి, దశాబ్ధాలు గడుస్తున్నా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలను అంతం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో ప్రతి రోజు ఏదో ఒక మూల ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాడులు రోజు, రోజుకు అధికమవుతున్నాయని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యం కానంతవరకు ఇలాంటి దాడులు జరుగుతునే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో జరిగిన సంఘటనలు మరొక చోట జరగకుండా ఉండాలంటే బాధ్యులైన వారిని ఊరి తీయాలని అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు..

# మణిపూర్ మంటల్లో మాడిపోవటానికి బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌దే బాధ్యత

**పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి**



**తిరుమలాయపాలెం, జూలై 21 (మనం న్యూస్) :** మణిపూర్లో కుకి, నాగా, గిరిజనులు,మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని మెజారిటీ మైతి తెగ కేంద్ర రాష్ట్ర ప్రజల అండతో అమానుష దమనకాండ కొనసాగిస్తుందని, ముఖ్యమంత్రి భీరేన్ సింగ్, ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా చేయాలని పి ఓ డబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు గుజరాత్ మోడల్ విధ్వంసకాండ అమలు చేస్తున్నారన్నారు . మణిపూర్ గిరిజనులకు, మహిళలకు మద్దతుగా ప్రజలు కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయాలని కోరారు.

# విలేకరిని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి



**తిరుమలాయపాలెం, జూలై 21 (మనం న్యూస్) :** దమ్మాయిగూడెం గ్రామంలో బోడపట్ల సతీష్ రాజ్ గౌడ్ విలేఖరి ఇంటిపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి కారు అద్దాలతో పాటు ఇంట్లో ఉన్న సామాన్లను ధ్వంసం చేసి కంప్యూటర్ హార్డ్ డిస్క్ లను ఎత్తుకుపోయిన ఘటన విదితమే. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి దమ్మాయిగూడెం గ్రామంలోని సతీష్ ఇంటి వద్ద దాడి ఘటనలో ధ్వసం అయిన వస్తువులను పరిశీలించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఎల్లప్పుడూ మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రామ సహాయం మాధవీరెడ్డి సతీష్ ఎదుగుదల చూడలేక కొందరు దుండగులు ఈ ఘటనకు పాల్పడ్డారని, వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సీఐ తో ఫోన్లో మాట్లాడారు.

# ఖమ్మం నుంచే కేసీఆర్ పతనం మొదలు

- ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాల్లో కాంగ్రెస్ దే గెలుపు
- రాష్ట్రంలో అధికారం సాధించి సోనియమ్మకు బహుమతిగా ఇస్తాం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- వైరా నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి భారీ చేరికలు

**వైరా, జూలై 21(మనం న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే సీఎం కేసీఆర్ పతనం మొదలవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని వాసవీ కళ్యాణ మండపంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు అనేక మంది పొంగులేటి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలను కప్పి పొంగులేటి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని ఇదంతా పచ్చి అబద్ధం అన్నారు. కాంగ్రెస్ లో వర్గాలు లేవని తామంతా ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకోని కుర్చున్నామన్నారు. కోట్లు ఖర్చుపెట్టినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తే సీఎం పీఠాన్ని అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా



రాజశేఖర్, నియోజకవర్గ నాయకులు మాలోతు రాందాస్ నాయక్, బాణోత్ విజయ బాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, శీలం వెంకట నర్సిరెడ్డి, లేళ్ల వెంకట రెడ్డి, గుమ్మా రోశయ్య, దాసరి డానియేల్, వడ్డే నారాయణ రావు, బొడ్డు కృష్ణయ్య, గోసు మధు, సీతారాములు, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, ఇమ్మడి తిరుపతి రావు, కోసూరి శ్రీను, స్రవంతి, పరికపల్లి శ్రీను, తూము వెంకటేశ్వర్లు, ఇటికల మురళి తదితరులున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సిఎస్సి వారి హెల్త్ క్యాంపు

**బోనకల్, జూలై 21(మనం న్యూస్) :** బోనకల్ గ్రామంలోని సొసైటీ కాంప్లెక్స్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో సిఎస్సి (కామన్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్ ఖమ్మం వారి హెల్త్ క్యాంపును నిర్వహించారు. లేబర్ కార్డు కలిగి ఉండి 18 నుండి 60 సంవత్సరాలు మధ్య వయసు ఉన్నవారికి బిపి ,షుగర్, థైరాయిడ్, సిబిపి(కంప్లీట్ బ్లడ్ పిక్చర్), క్యాన్సర్ మొదలగు దాదాపు 50 రకాల రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది. లేబర్ గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు కోరారు. ఈ క్యాంపులో హెల్త్ కేర్ సిసి జి.శ్రీనివాసరావు, వారి టీం రోగులకు సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, భవన నిర్మాణ రంగం నాయకులు ఎస్.కె బుజ్జి, పార్టీ సభ్యులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు, కరిశ రాజు తదితరులు పాల్గొన్నారు



# పెద్ద బీరవల్లి గ్రామంలో హెల్త్ క్యాంప్

**బోనకల్, జూలై 21(మనం న్యూస్) :** మండలంలోని పెద్ద బీరవల్లి గ్రామంలో శుక్రవారం సిఐటియు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సిఎస్సి (కామన్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్ వారి హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నారు. లేబర్ గుర్తింపు కార్డు కలిగి ఉండి, 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల వారికి బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ ,క్యాన్సర్ దాదాపు 50 రకముల రోగాలకి సంబంధించిన రక్త పరీక్షలు రోగులకు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని హెల్త్ క్యాంప్ సిసి జి.శ్రీనివాసరావు, డాక్టర్ సాయికుమార్ తెలియజేశారు. ఈ పరీక్షలు ప్రవేట్ ల్యాబ్ లో చేయాలంటే ఒక వ్యక్తికి దాదాపు పదివేల వరకు ఖర్చు అవుతుందని, ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ని వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపు ని సర్పంచ్ ఆళ్ళ పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, సిపిఎం శాఖ కార్యదర్శి పెద్దప్రోలు కోటేశ్వరావు, ప్రారంభించారు. ఈ క్యాంపులో ఆర్ఎంపి ఉసికెల సురేష్, రెడ్డి బోయిన ఉద్దండు, రోగులు, క్యాంపు నిర్వహకులు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డిపై బంధం వ్యాఖ్యలు హాస్యాస్పదం

## ఉచిత విద్యుత్ అందించిన చరిత్ర కాంగ్రెస్‌దే.. : పైడిపల్లి కిషోర్ కుమార్, , గాలి దుర్గారావు

**బోనకల్ , జూలై 21(మనం న్యూస్) :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చంద్రబాబు ఏజెంట్ అంటూ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బంధం శ్రీనివాసరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి చంద్రబాబు ఏజెంట్ అంటూ శ్రీనివాసరావు మాట్లాడటం కంటే ముందు టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ గత చరిత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇవాళ టిఆర్ఎస్ ప్రభుత్వంలో 88 మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో 44 మంది ఎమ్మెల్యే లు కూడా టీడీపి నుంచీ వచ్చిన వారేనని తెలిపారు. అంతేకాక ప్రస్తుత మంత్రిపదవుల్లో కొనసాగుతున్న కేసిఆర్ తో సహా మొత్తం 18 మంది ఉంటే అందులో 11 మంది మంత్రులు టీడీపి నుంచీ వచ్చిన వారేనని పేర్కొనానరు. బీఆర్ఎస్ పార్టీయే టీడీపి బి పార్టీ గా మారిందంటు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలను నుంచి పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలకు తెరలేపిందని అన్నారు. నిజంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించి ఉంటే టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ నేటి వరకు కూడా నెరవేర్చలేదని, బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు వేలకు వేలు వడ్డీలు చెల్లించి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటివరకు రుణమాఫీపై ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతులను నిలువునా మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని దుయ్యబట్టారు. దివంగత



ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. రైతును రాజు చేసిన ప్రభుత్వం కూడా కాంగ్రెస్సేనని కీర్తించారు. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బోనకల్ మండల కేంద్రంలో పంట నష్టపరిహారం పరిశీలించేందుకు వచ్చి ప్రతి ఎకరాకు పది వేలు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించి వెళ్లారని, ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాలకు పంట నష్ట పరిహారం క్రింద పదివేల రూపాయలు చెల్లించారో చెప్పాలని బంధం శ్రీనివాసరావును ప్రశ్నించారు. టీడీపి లేకపోతే బీఆర్ఎస్ పార్టీకీ నామరూపాలే లేవన్నారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మీరు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ను పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, చొప్పకట్లపాలెం,చిరునోముల సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు,ములకారపు రవి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు నాయక్, వంగాల రామారావు, అచ్చయ్య పాల్గొన్నారు.

# మధిర లైన్స్ క్లబ్ గోల్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మధిర,జూలై 21(మనం న్యూస్):** మధిర లైన్స్ క్లబ్ గోల్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వంగవీటి రాజశేఖర్, కోశాధికారిగా కాజా కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, సెక్రెటరీ వంగవీటి రాజశేఖర్ మాట్లాడుతూ మధిర లయన్స్ క్లబ్ గోల్ ని సేవా కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్తామని, సేవలో ముందు ఉంటామని పేదలకు అండగా ఉంటామన్నారు.





# కొత్త మేడేపల్లిని సందర్శించిన తహసీల్దార్

**ఏన్కూరు, జూలై 21(మనం న్యూస్):** మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామాన్ని స్థానిక తహసీల్దార్ ఎండి ముజాహిద్ శుక్రవారం సందర్శించారు. బుధవారం బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీకైనా 2 కిలోమీటర్ల పరిధి దాటి ఓట్లు వేయడానికి వస్తున్నారా? అన్న తహసీల్దార్ ప్రశ్నకు మేడేపల్లి బూతు లెవల్ అధికారి ప్రసాద్ కొత్త మేడేపల్లి నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తహసీల్దార్ కొత్త మేడేపల్లి ఆవాస ప్రాంతాన్ని సందర్శించి, అక్కడి వివరాలను గ్రామపెద్ద గంగారాజును అడిగి తెలుసుకున్నారు. కొత్త మేడేపల్లిలో మొత్తం 52 ఇల్లులు, 118 ఓట్లు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేయడానికి 8కీమీ దూరం వెళ్లి మేడేపల్లిలో ఓట్లు వేయాల్సి వస్తుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తహసీల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారి ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భిక్షాటన చేసి పంచాయతీ కార్మికుల నిరసన

**కారేపల్లి, జూలై 21 (మనం న్యూస్):** పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం 16 రోజులకు చేరుకుంది. కారేపల్లి లోని దుకాణాలలో భిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, సిఐటియు మండల కార్యదర్శి కే నరేంద్ర, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోరు వాన సైతం లెక్కచేయకుండా తమ నిరసనను పంచాయతీ కార్మికులు తెలుపుతున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుండడం సమంజసం కాదన్నారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్యం లేకపోవడంతో గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించకపోతే ప్రజలే తిరగబడి సరైన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు యాదగిరి, శ్రీను, కొమరయ్య, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుని విగ్రహం కూల్చడం విద్రోహక చర్య

## వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత



**కల్లూరు జూలై 21( మనం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చడం అమానుషమని వైయస్సార్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గడిపల్లి కవిత అన్నారు. మండల పరిధిలోని ఖాన్ ఖాన్ పేట గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం అనుమానస్పదంగా పడి ఉండడంతో అనేక అనుమానాలకు తావునిస్తుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని,అలాంటి మహానీయుడు విగ్రహాన్ని కూల్చడం దుర్మార్గమైన చర్యని ఆమె తమ ఆవేదన వెళ్ళగక్కారు. తెలంగాణలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు షర్మిలమ్మ తండ్రి ఆశయాలను ఆలోచన విధానాలను ప్రజలకు అందించాలని లక్ష్యంతో రాజన్న రాజ్యం రావాలని, అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పరితపిస్తున్నారని అన్నారు. మరల రాజన్న రాజ్యం వస్తుందేమోనని ఓర్వలేని కొంతమంది చేస్తున్న దుశ్చర్యగా అనిపిస్తుందని అన్నారు. మహనీయుని అమలు చేసిన పథకాలే ఇప్పటికి ఆయనను గుర్తుంచుకునేలా చేస్తున్నాయని అన్నారు. అనంతరం కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటంకు మద్దతు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని, వారి సమస్యల పరిష్కారం పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత 16 రోజులుగా చేస్తూన్న ధర్నాకు ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కరోనా సమయంలో వారి సేవలు అమోఘమని అటువంటి వారిని మర్చిపోవడం చాలా బాధాకరమని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కార్మికుల పక్షాన ప్రభుత్వంపై పోరాటం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ రామ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కర్నాటి అప్పి రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధరావత్ శివాజీ, విద్యార్థి యువజన నాయకుడు కర్నాటి చిన్నిరెడ్డి, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి నరసింహారెడ్డి, నాయకులు మడిపల్లి రవి మల్లాది బలరాం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అన్నదానం



**దమ్మపేట, జూలై 21 (మనం న్యూస్) :** పంచాయతీ కార్మికులకు దమ్మపేట ప్రెస్ క్లబ్ తరఫున 120 మందికి భోజన వసతులు కల్పించారు. గత 15 రోజులుగా సమ్మెలో కార్మికులు ఉన్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. శుక్రవారం దమ్మపేట ప్రెస్ క్లబ్ వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందేటి చెన్నారావు గొర్రెపాటి బసవయ్య ఉదయ్ పెంకి ప్రభాకర్ పెరుమళ్ళ రాంబాబు ఆకుల వెంకటేశ్వరరావు గూడ వెంకటేశ్వరరావు చిన్న సీతయ్య నాగయ్య నరసమ్మ ధర్మారావు 31 గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# నేడు అశ్వారావుపేట లో పొంగులేటి శీనన్న పర్యటన

**దమ్మపేట, జూలై 21(మనం న్యూస్) :** అశ్వరావుపేట నియోజకవర్గంలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులను, కార్యకర్తలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి శీనన్న పర్యటనను విజయవంతం చేయాలని పొంగలేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేశారు.

# గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: ఐటీడీఏ పీవో



**భద్రాచలం, జూలై 21( మనం న్యూస్):** ఆదివాసి గిరిజనుల కుటుంబాలలో విద్య ,వైద్యం ,గ్రామాలలోని మౌలిక వసతుల కల్పన, గిరిజన సంక్షేమం కొరకు సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత శాఖలకు సంబంధించిన పనులు సక్రమంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం నాడు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ యూనియట్ అధికారులతో గిరిజన సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకుని ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే యూనిట్ అధికారులు వారి శాఖలకు సంబంధించిన పనులు జాప్యం లేకుండా సక్రమంగా నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన విద్య ,వైద్యం సంబంధించిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు ఆదేశించారు .గిరిజన విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని, సంబంధిత మానిటరింగ్ అధికారులు పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపి పిల్లలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా చూడాలని అన్నారు. సమయానుకూలంగా విద్యా బోధన చేయాలని, అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది గిరిజన గ్రామాలలో మాతృ శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండేలా సౌకర్యాలు కల్పించాలని, వర్షాకాలం నడుస్తున్నందున మలేరియా, డెంగ్యూ అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, ప్రతి పిహెచ్సిలో సరిపడా మందులుతో పాటు అంబులెన్స్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్య శాఖను ఆదేశించారు. గోదావరి వరదలు వస్తున్నందున గిరిజనుల కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి డాక్టర్లు సిబ్బంది వారి హెడ్ క్వార్టర్ లోనే ఉండి ఎప్పటికప్పుడు గ్రామాలలో గిరిజనుల ఆరోగ్య స్థితిగతులను పరిస్థితులను గమనించి సమయానికి వైద్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏవోభీమ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, డి ఎం జిసిసి విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ శిరీష ,ఏసీఎంఓ రమణయ్య, ఏడి అగ్రికల్చర్ భాస్కర్ ,డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఉద్యానవన అధికారి అశోక్ కుమార్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజ్ కుమార్ ,జేడీఎం హరికృష్ణ, డాక్టర్లు చైతన్య, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కాదు నమ్మకమే ముఖ్యం

## ప్రియాంక ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**కల్లూరు జూలై 21( మనం న్యూస్):** మండలంలోని హనుమతండా గ్రామపంచాయతీ లక్ష్మాతండ గ్రామంలోని నూతనంగా నిర్మించిన ప్రియాంక ఫిల్లింగ్ స్టేషన్ ను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులు నాణ్యతకు, నమ్మకానికి ప్రతిరూపంగా ఉండాలని, వినియోగదారులు ఆదరించాలంటే నమ్మకంతో పనిచేయాలని డబ్బు ముఖ్యం కాదని, నమ్మకంతో పనిచేస్తే డబ్బు అదే వస్తుందని బంకు యాజమాన్యానికి సూచించారు. ఒక వ్యాపారి తమ సంస్థలో అనేక వస్తువులు చాలా విలువైనవి అన్ని నమ్మకానికి ప్రతిరూపమని చక్కగా వర్ణిస్తారు. అదే విధంగా పెట్రోల్ బంకులు నాణ్యతకు ప్రతిరూపంగా ప్రియాంక పెట్రోల్ బంక్ అనేలా ఉండాలని పెట్రోల్ బంక్ యజమాని యంగల ప్రియాంక సురేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు కొండూరి సుధాకర్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, ఎంపీటీసీ దామాల రాజు, మాజీ ఎంపీటీసీ ఉబ్బన్న శ్రీనివాసరావు, కాటేపల్లి కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పువ్వాడ



**భద్రాచలం, జూలై 21(మనం న్యూస్) :** భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ రమాదేవి అధ్వర్యంలో అర్చకులు, ఆలయ అధికారులు మంత్రి పువ్వాడ ను ఆలయ సంప్రదాయాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రార్థించారు. అనంతరం స్వామి వారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదంను మంత్రి పువ్వాడ కు అందచేశారు.

# పువ్వాడ ఉదయ నగర్ ఇళ్ల స్థలాల పంపిణీ పై విచారణ చేపట్టాలి

## డిఆర్ఓ శిరీషకు ఎల్‌హెచ్‌పిఎస్ వినతి



**ఖమ్మం, జూలై 21(మనం న్యూస్) :** రఘునాధ పాలెం మండలం లోగల పువ్వాడ పువ్వాడ ఉదయ నగర్ గ్రామపంచాయతీలో నిరు పేదలకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ శిరీష కు వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రునాయక్ మాట్లాడుతూ 2009 – 10 సంవత్సరంలో ఇక్కడ జారీ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ లో అనేక అవకతవకలు జరిగాయని వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు . వినతి పత్రం సమర్పించిన బృందం లో నాయకులు బానోతు కోటేష్ నాయక్ , జంపా నాయక్ , రవీందర్ నాయక్ , ఉపేంద్ర బాయి , కిషన్ నాయక్ , మదన్ నాయక్ , వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , చిన్న నాయక్ , లక్ మ నాయక్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# ముందస్తు చర్యలు అంటే ప్రచారం కాదు

## నిధులు రాబట్టేందుకు మంత్రి బాధ్యత తీసుకోవాలి

## ముంపు కాలనీలు, పునరావాస కేంద్రాలను సందర్శించిన సిపిఎం బృందం



**భద్రాచలం, జూలై 21( మనం న్యూస్ ) :** ముందస్తు చర్యలు చేపట్టడం అంటే ప్రచారం కాదని నిధుల కేటాయింపు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంత కాలనీలను, పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమీక్షలు నిర్వహించటం, పునరావాస కేంద్రాలకు ఫ్లెక్సీలు కట్టడం, ప్రచారం చేయటం, ముందస్తు చర్యలు కాదని తక్షణమే ఆయా శాఖలకు నిధులు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు రాబట్టేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బాధ్యత తీసుకోవాలని అన్నారు.భద్రాచలం పట్టణానికి గోదావరి ముంపు నుండి రక్షణ కవచంగా ఉన్న కరకట్ట పొడిగించి, పెంచడానికి కావలసినటువంటి నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మేన మీసాలు లెక్కపెడుతోందని విమర్శించారు. కనీసం ముందస్తు చర్యలలో భాగంగా కరకట్ట స్లూయిజులు, లాకులు రిపేరు, నీటిని తోడేందుకు పెద్ద మోటార్లు ఏర్పాటు కు కోటి 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని ఇరిగేషన్ అధికారులు ఎస్టిమేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క పైసా కూడా నేటికీ మంజూరు కాలేదని అధికారులు వాపోతున్నారని ఆయన అన్నారు. స్లూయిజుల వద్ద పెద్ద మోటార్లు ఏర్పాటు చేయకపోవడం వల్లనే రామాలయం పరిసర ప్రాంతాలు విస్తా కాంప్లెక్స్ తో పాటు కొత్త కాలనీ ముంపుకు గురైనాయని విమర్శించారు. యుద్ధ ప్రాతిపదికన కరకట్ట స్లూయిజుల మరమ్మత్తులకు, సామర్థ్యం కలిగిన మోటార్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణానికి గోదావరి వరద ముంపు పొంచి ఉన్నదని జిల్లా మంత్రి బాధ్యత తీసుకొని పట్టణ రక్షణకు కావలసిన నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, స్థానిక నాయకులు ధనకొండ రాఘవయ్య, శ్రీనివాస్, డి సతీష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత వాసులకు ఆర్థిక చేయూత

## –బియ్యం, నిత్యవసరాలు అందించిన దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా




**పినపాక, జులై 21(మనం న్యూస్ ):** మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం పంచాయతీలో గల చింతల బయ్యారం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరదలు రావడంతో గ్రామంలో కొందరి పూరి గుడిసెలు నేలమట్టమయ్యాయి. వర్షాలకు బయటకి రాక ఇబ్బందులు పడుతున్న చింతల బయ్యారం గ్రామానికి చెందిన తోట తిరుపాల్, పానెం రాణి, పొనగంటి పార్వతమ్మ కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించి వరదల పట్ల ప్రమాదంగా ఉండాలని ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు నడవాలని ముంపు ప్రాంత గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో ఆర్థిక ఇబ్బందులకు గురై అవస్థలు పడుతున్న కుటుంబాల వివరాలు తెలియ పరచాలని ఆ గ్రామ యువతకు గంటా రాధా తెలిపారు. మా సంస్థ నుండి నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ సభ్యులు వడ్లమాను లక్మి, పోతురాజు శ్యామల, పంచబండారి నర్సమ్మ, యూత్ నాయకులు పోనగంటి సతీష్, కిషోర్, జింక బాలకృష్ణ, రామారావు, తాండ్ర మహేష్, పరమేష్, పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఫ్రైడే డ్రై డే..

## వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం..

## : ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి..



**కరకగూడెం, జులై 21 (మనం న్యూస్):** కరకగడం మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలలో ఫ్రైడే, డ్రై డేను ఘనంగా నిర్వహించారు. రేగళ్ల గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న ఫ్రైడే కార్యక్రమానికి ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి హాజరై పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంటి ఆవాసాలలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురికిగుంటలో దోమల లావా తయారవుతుందని తద్వారా విష జ్వరాలు డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా ఒంటివ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందని మురికికుంటలో కిరోసిన్ లేదా క్లోరినేషన్ చల్లాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు రాకుండా దోమతెరలు మస్కిటో వివిధ రకాల ఔషధాలు వాడాలని కోరారు. మర్రి మొదలు పడిగాపురం మద్దులగూడెం గ్రామాలలో ఇల్లు తిరుగుతూ బ్లీచింగ్ చెల్లించారు. వర్షాకాలం లో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధుల బారిన పడకుండా శుభ్రమైన ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంతరావు, వైద్యాధికారి కారం మధు, కార్యదర్శి శ్రీకాంత్, వైద్య సిబ్బంది కారోబార్ సురేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# రోజువారీ కూలీలతో పారిశుధ్య పనులు

**బూర్గంపహాడ్, జూలై 21 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ కార్మికులు తమ కోరికలు తీర్చాలని వేతనాలు పెంచాలని అనేక రకాల డిమాండ్లతో గత రెండు వారాలుగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి ంది. దానికి తోడు మూడు రోజులుగా ఎడతెరపి లేని వర్షాలకు చెత్తాచెదారం రోడ్లపైకి వచ్చి అస్తవ్యస్తంగా ప్రదేశాలు తయారయ్యాయి. దుర్వాసన వస్తూ ఆ ప్రాంతాలలో రాకపోకలు సాగించటానికి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా పారిశుధ్య పనులు నిర్వహించారు. చెత్తాచెదారాన్ని తొలగించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.




# సమీక్ష సమావేశాలు కాదు

## నిధులను విడుదల చేయాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్

**భద్రాచలం, జూలై 21( మనం న్యూస్ ) :** ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సమీక్షలు జరుపుతున్నారంటే దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా చందంగా ఈ ప్రభుత్వ తీర్పు ఉందని ఆయన దుయ్యబట్టారు.సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించి, జిల్లా మంత్రులు,బి ఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అందరి సమక్షంలో గోదావరి వరదల శాశ్వత పరిష్కారానికి 1000 కోట్లు మంజూరు చేస్తానని భద్రాచలం పట్టణంలోని కి వరద నీరు చుక్క రానీకుండా చేస్తానని,లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు ఎత్తైన ప్రదేశాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి సంవత్సరం గడిచిందని విమర్శించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము, తెల్లం నరేష్,సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఆర్థికసాయం అందించడంలో ప్రభుత్వం విఫలం



**బూర్గంపహాడ్, జూలై 21 (మనం న్యూస్):** బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించటంలో లో ప్రభుత్వం విఫలమైందని చాలా బీసీ కులాలను ఆ జాబితాలో కలపకుండా అన్యాయం చేసిందని జిల్లా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు పేర్కొన్నారు. దళిత బందు ఏర్పాటు చేసినట్లుగా బీసీ బందు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతీ బీసీని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికలసమయం దగ్గరలోనే వున్నందున ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెల్లి త్వరగా ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఏకమై ప్రభుత్వం పై పోరాటం చేయడానికైనా సిద్ధమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి సాంబా, బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన బిఅర్ఎస్ నాయకులు

**పినపాక, జులై 21(మనం న్యూస్ ) :** గత మూడు రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు ,ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదకు గోదావరి వరద పోంగి పొర్లుతోంది. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అదేశాలు మేరకు పినపాక ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఅర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి జానంపేట పంచాయతీ భూపతిరావు పేట గ్రామాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందన ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ఉధృతి ఎక్కువైతే పునరావాస కేంద్రాలకు తరిలి వెళ్ళాలని,గ్రామస్తుల కు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసి పోలిశెట్టి హరీష్,సొసైటి చైర్మన్ రవి శేఖర్ వర్మ,ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భధ్రయ్య,మాజీ వైస్ ఎంపిపి దాట్ల వాసుబాబు,సోసైటి డైరెక్టర్ కామేష్,బిఅర్ఎస్ నాయకులు బుల్లిబాబు,సీనియర్ నాయకులు ధర్మయ్య,లక్ష్మయ్య,వీర్రాజు,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో పనిచేయడం అదృష్టం...

**మహబూబాబాద్, జూలై,21 (మనం ప్రతినిధి):** గిరిజనప్రాంతంలో సేవాలందించడం వల్లనే ప్రజల మన్ననలు పొందగలిగానని వీటిని మధుర స్మృతులు గా చిరకాలం జ్ఞాపకంగా పదిల పరుచుకుంటానని ఖమ్మం అదనపు కలెక్టర్ గా బదిలీ పై వెళ్తున్న అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి. లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న మహబూబాబాద్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ కు జిల్లా కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం శాలువాలు కప్పి బొకేలతో, మెమెంటో లతో కాకుండా గజ మాలతో దంపతులైన అభిలాష అభినవ్ , రోహిత్ జా లను ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు గ్రహీత అభిలాష అభినవ్ మాట్లాడుతూ ఐ.ఏ.ఎస్.అధికారిగా ఆదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో పనిచేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని గిరిజనులకు సేవ జేసే భాగ్యం లభించిందన్నారు.మహబూబాబాద్ జిల్లాకు వచ్చాకనే గిజనులతో మమేకం కావడం వారి సమస్యల పరిష్కార దిశగానే తాను తెలుగు భాష నేర్చుకోగలిగానన్నారు.ప్రజాభిప్రాయ సేకరణతో ముందుచూపుగా క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు సిబ్బందిని అధికారులను ఐక్యతతో టీం వర్క్ గా వెళ్లడంతోనే విజయం వరించింది అన్నారు పంచాయతీ మున్సిపాలిటీ అవార్డులు కైవసం చేసుకున్నాయన్నారు .మూడు సంవత్సరాలుగా పలు శాఖల అధికారులు అందించిన సహకారం ఎన్నటికీ మరువలేనన్నారు మరోవైపు కుటుంబ ప్రోత్సాహం లభించిందని తద్వారా ఉద్యోగంలో రాణించగలిగాను అన్నారు.జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... మూస విధానాన్ని విడనాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తూ అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేసి



సరికొత్త విధివిధానాలతో ప్రయాణిస్తూ విజయ్ పదంలో కొనసాగుతూ మౌలిక సదుపాయాలు కల్పన కు కృషిచేసిన అభిలాష అభినవ్ సేవలు మరువలేనివి అన్నారు.విభిన్న ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ కార్యక్రమాలు ఆచరణ పెడుతున్న క్రమంలో ఎన్నో అవంతరాలను సమర్థవంతంగా ఎదుర్కోవటంలో ధీరవనితగా నిలిచిందన్నారు.పని ఒత్తిడి పరిస్థితుల ప్రభావం అన్నిటిని తట్టుకొని జిల్లాను అభివృద్ధి బాటలో నిలపడం సామాన్య విషయం కాదన్నారు.ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ మాట్లాడుతూ...పంచాయతీ వ్యవస్థకే వన్నెతెచ్చిన మహిళగా అభిలాష అభినవ్ నిలిచారన్నారు. పారిశుధ్యం మెరుగుపరుస్తూ గ్రామాలు స్వచ్ఛతకు నిదర్శనంగా నిలిచాయంటే పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టడమే అందుకు కారణమన్నారు.తన నియోజకవర్గం మూడు జిల్లాలతో ముడిపడి ఉంది అన్నారు. ఖమ్మం జిల్లాకు రావటం అందులో తన నియోజకవర్గం ఉండటంతో తాను స్వాగతిస్తున్నానన్నారు.ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ కలెక్టర్ పింకేశ్ కుమార్, పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్, జూలై 21 (మనం న్యూస్) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు మహబూబాబాద్ పట్టణంలోని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజవాత్ బెల్లాయ్యా నాయక్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,మహబూబాబాద్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముల్లంగి ప్రతాపరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు జిన్నా రెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు ,ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్,ఎస్సీ సెల్ నాయకులు తిప్పర్తి శ్రీధర్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయక్ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఘనపురం అంజయ్య మాట్లాడుతూ ఒక దళిత జాతికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ అత్యున్నత పదవి అయినా ఏఐసిసి అధ్యక్షులుగా నియమించడం కాంగ్రెస్ పార్టీకి దళిత జాతికి గర్వకారణం అన్నారు.అంతేకాకుండా భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలలో బీసీ ముఖ్యమంత్రులను చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళిత గిరిజన ఎస్సీ,



ఎస్టీ బిసి,వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందన్నారు.రాబోయే అసెంబ్లీ పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు,ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నా సీతారాములు ఓబిసి పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, ఎస్ టి సెల్ మహబూబాబాద్ పట్టణ నాయకులు తేజావత్ శంకర్ నాయక్, గుగులోత్ నరేష్ నాయక్ , వాంకుడోత్ బాలాజీ,మేకల శివ యాదవ్ ,చారి, మహబూబాబాద్ మండల కిసాన్ నాయకులు కొత్త యుగంధర్ రెడ్డి, యూత్ నాయకులు, గుగులోతు శ్రీను నాయక్, ఎస్.కె యాకూబ్ పాషా, మహిళా నాయకులు చెన్నూరి విజయలక్ష్మి, దుర్గేష్ ,ఆవుల సతీష్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటన దోషులను కఠినంగా శిక్షించాలి

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**మహబూబాబాద్ జులై 21 (మనం న్యూస్) :** మణిపూర్ ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని మహబూబాబాద్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తప్పట్ల వీరన్న పాల్గొని మాట్లాడుతూ. తూర్పు ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు అరాచకాలు స్త్రీలపై జరుగుతున్న హత్యలు మానభంగాల పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తున్నామన్నారు వెంటనే దోషులను శిక్షించాలని వారిని ఉరితీయాలని ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని కోరారు.ఒక సైనికునికి జరుగుతున్న ఇలాంటి సంఘటన సామాన్య భారతీయులకు రక్షణ ఎక్కడ దొరుకుతుంది అన్నారు. దేశం యావత్తు నిరసన కార్యక్రమాలు చేపడతామని పట్టించుకోని ఆయా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ను బర్తరపు చేసి రాష్ట్రపతి పరిపాలన విధించాలని అన్నారు. వెంటనే వారికి సరియైన భద్రత కల్పించాలని



ఇది దేశవ్యాప్తం కాకముందే ప్రజల పక్షాన నిలబడిన ఏ ప్రభుత్వాలనైనా గద్దె దింపే అధికారం ప్రజల కు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వారిని వెంటనే అరెస్టు చేసి ఉరి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, కనకం బాబు, మునిగంటి వెంకన్న, నరసింహనాయుడు, కోడి రవి, కూరపాటి లక్ష్మి, చుక్క శ్రీను, తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు .

# మొహరం పండుగకు నిధులు కేటాయించాలి

## –మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అమీర్



**తొర్రూరు, జూలై 21 (మనం న్యూస్):** మొహరం పండుగకు నిధులు కేటాయించాలని మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అమీర్ డిమాండ్ చేశారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం దళిత బంధు తరహాలో మైనార్టీ (ముస్లిం) బంధును ప్రవేశపెట్టి ముస్లింల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ముస్లిం జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, ఆర్థికంగా, రాజకీయంపరంగా ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారని ఇతర కులాలతో పోలిస్తే ముస్లిం సమాజం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మొహరం పండుగకు ఎంతో విశిష్ట ఉందంటూ ఈ పండుగకు నిధులను కేటాయించి రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

# మిషన్ ఇంద్ర ధనస్సును ప్రణాళికతో పూర్తి చేయాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్. బి.హరీష్ రాజ్

**మహబూబా బాద్, జూలై.21(మనం ప్రతినిధి):** జిల్లాలో మిషన్ ఇంద్ర ధనుస్సు కార్యక్రమాన్ని పక్కా పణాళికతో పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి హరీష్ రాజ్ డి.ఎం.హెచ్. ఓ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఒక్కరోజు చేపట్టిన మిషన్ ఇంద్రధనస్సు శిక్షణ కార్యక్రమం జిల్లాలో డాక్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ శిక్షణ లో భాగంగా డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు రెండేళ్లలోపు తప్పిపోయిన వదిలేసిన పిల్లలను గర్భిణీలను గుర్తించి వారికి వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఇందుకు గాను జిల్లాలో సర్వే పూర్తి చేసి ప్రణాళికలు రూపొందించాలని 100% వ్యాక్సినేషన్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ , డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ అంబరీష్, ఐ .సి డిప్యూటీ డెమో కెవి రాజు, డిపిఎం రుక్మోద్దీన్, మనోహర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమ్మెకు బీజేపీ సంఘీభావం

**తొర్రూరు, జూలై 21( మనం న్యూస్):**గ్రామపంచాయతీ వర్కర్స్ న్యాయ మైన కోర్కెలను తీర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య కోరారు. ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద గ్రామ పంచాయతీ వర్కర్స్ దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించ కుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుని వారి కృషి తో అనేక కేంద్ర ప్రభుత్వ అవార్డులు రివార్డులు పొంది వారిని మాత్రం కేవలం పనియంత్రాలుగానే చూస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, గుండా సురేష్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికల సమస్యలను పరిష్కరించాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి

**తొర్రూర్, జూలై 21 (మనం న్యూస్):** తొర్రూర్ మండల కేంద్రంలో గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ మండల కమిటీ సంఘీభావం తెలియజేశారు. కార్మికులను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ తోరూర్ మండలాధ్యక్షుడు జక్కుల రామ్



రెడ్డి మాట్లాడారు. 16 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని చర్చలకు పిలువకపోవడం కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనాలు 19500 ఇవ్వాలని తదితర న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని కార్మికులకు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు జరిగే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహకరిస్తుందని తెలియజేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖ మంత్రి స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల వారి పోరాటానికి సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల కుమార్ కౌన్సిలర్ భూసాని రాము సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి ,సుంచు సంతోష్ ,దీకొండ మధు, హనుమాన్ల నరేందర్ రెడ్డి, నల్లపు రాజు, నాగిరెడ్డి, లింగన్న ,అభిరామ్ ,అమర్ సింగ్ పాల్గొన్నారు.

# మాకొద్దీ వార్డెన్

– షెడ్యూల్డ్ బాలికల వసతి గృహంలో వసతులు కరువు
– నెల 15 రోజులు గడిచినా గుడ్లు, అరటి పండ్లు లేవు
– 76 మంది విద్యార్థినులకు మూడు టాయిలెట్స్, రెండు స్థానాల గదులే
– వసతి గృహంలో తిరగని ఫ్యాన్లు
– సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకోని ఇన్చార్జి వార్డెన్
–వారానికి ఒక్కసారే హాస్టల్ కు వస్తున్న వైనం
– కలెక్టర్ శశాంక స్పందించాలంటున్న హాస్టల్ విద్యార్థినులు



**తొర్రూర్, జూలై 21( మనం న్యూస్):** స్థానిక డివిజన్ కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలికల హాస్టల్ లో సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థిను మాకొద్దు ఈ వార్డెన్ అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో వసతులు కరువైపోవడంతో విద్యార్థులు లబోదిబోమంటున్నారు. 76 మంది విద్యార్థినిలు ఇంటర్ డిగ్రీ చదివే బాలికల హాస్టల్ లో మూడు టాయిలెట్లు రెండు స్థానాల గదులు ఉండడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, అదేవిధంగా ఆహారం విషయంలో మెనూ పాటించడం లేదని అన్నం కూడా సరిపోకుండా బియ్యం తన ఇష్టానుసారంగా ఇచ్చి అడ్జెస్ట్ చేసుకొండి అంటూ వార్డెన్ ఇబ్బందులకు గురి చేస్తుందని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల గురించి వార్డెన్ కు విన్నవించుకోవాలని ప్రయత్నిస్తే వారానికి ఒక్కరోజు విద్యార్థినీలు కళాశాలకు వెళ్లిన తర్వాత వచ్చి కళాశాల నుండి వాళ్లు రాకముందే వెళ్లిపోతుందని వారు చెప్పుకొస్తున్నారు. హాస్టల్ ప్రారంభించి దాదాపు రెండు నెలలు దగ్గరికి వస్తున్నా కోడిగుడ్డు అరటిపండ్లు( స్నాక్స్ ) ఏమి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు పేర్కొన్నారు. బాలికల వసతి గృహాల్లో నెలరోజుల నుండి ఫ్యాన్లు పనిచేయటం లేదని పడుకోవడానికి బెడ్స్ సరిపోను లేవని ఒక్కొక్క బెడ్ కు ఇద్దరు ముగ్గురు చొప్పున పడుకుంటున్నామని మిగతా విద్యార్థినీలు నేలపైనే పడుకుంటున్నామని వారు తెలియజేస్తున్నారు. వర్షాకాలం కావడంతో దోమలు విపరీతంగా వసతి గృహంలోకి వస్తున్నాయని వర్షం వస్తే విండోస్ సరిగా లేకపోవడంతో వర్షపు జల్లు గది లోపలికి రావడం జరుగుతుందని, వారు తమ గోడును వెళ్లబుచ్చుకుంటున్నారు. ఒక్క నూనె ప్యాకెట్ వంట వాళ్లకి ఇచ్చి వారం రోజులు ఈ నూనెను వాడుకోవాలని ఆదేశించిపోతుందని వారు తెలిపారు. మెనూ పాటించకుండా రోజు చారు తోనే అన్నం పెడుతుందని అన్నం కూడా సరిపోను వండకుండా కొంతమంది ఉపవాసం చేయవలసిన పరిస్థితి దాపరించిందని వారు తెలిపారు. కావున ఇకనైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారి యొక్క హాస్టలను సందర్శించి వారి సమస్యలను పరిష్కరించి వార్డెన్ పై చర్యలు తీసుకొని రెగ్యులర్ వార్డెన్ ను హాస్టల్ కు ప్రకటించాలని వారు కోరుతున్నారు.



## మొక్కల పెంపకం అందరి బాధ్యత
### –మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

**తొర్రూర్, జూలై 21( మనం న్యూస్):** మొక్కల పెంపకం ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం పదో వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కమిషనర్ సరస్వతి తో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.పంచాయతీరాజ్ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అటవీ శాతం పెంచేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని పెరుగుదలకు పాటుపడలన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాలలో,రోడ్లకు ఇరువైపులా, వ్యవసాయ పొలం గట్లపై పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, మేనేజర్ కట్ట స్వామి,కౌన్సిలర్లు భూసాని రాము, గుగులోత్ శంకర్,కొలుపుల శంకర్,నాయకులు,దొంగరి శంకర్,బిజ్జాల అనిల్,చకిలెల మణిరాజ్,వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన టిఏజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు



**తొర్రూర్, జూలై 21( మనం న్యూస్):** టిఏజెఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు (సీనియర్ రిపోర్టర్ ) పస్తం సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కూచిపూడి జగదీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.....ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు గడల శ్రీనివాస్, ఎండి అమీర్,పూర్ణచందర్,పస్తం సాంబ, దిలీప్, మహేందర్, కొండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి
### – ఎస్సీ వర్గీకరణపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకుందాం.. : బిర్రు మహేందర్ మాదిగ



**మరిపెడ, జూలై 21(మనం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలో మూడవ వార్డు ఎంఎస్పి సీనియర్ నాయకులు జనక స్వామి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతి ఒక్క మాదిగ మాదిగ ఉపకులాలు ప్రతి ఇంటికి తాళం వేసి హలో మాదిగ చలో హైదరాబాద్ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో సంక్షేమ పథకాలు సాధించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సబ్బండ వర్గాలకు చేదోడు వాదోడుగా నిలిచిన ఏకైక సంఘం ఏదైనా ఉందంటే కేవలం ఎమ్మార్పీఎస్ అని తెలియజేశారు. హలో మాదిగ చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని, మహబూబాబాద్ లో 24వ తారీఖున జరగబోయే మాదిగల సన్నాక సన్నాహక సదస్సుకుముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారు కావున జిల్లాలోని మాదిగ మాదిగ ఉపకులాలు మరియు విద్యార్థులు. మేధావులు. ఉద్యోగులు. ప్రతి ఒక్కరు హాజరై ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ సమయం ఇచ్చి జాతి అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ జాతి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ మాదిగ. జనక వెంకన్న జనక శ్రీరాములు. వెంకన్న. రవి. మహేష్. నవీన్. రాజు సీనపెల్లి వీరన్న. అశోక్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు ఎలక్షన్ పై శిక్షణ



**కురవి జులై 21 (మనం న్యూస్) :** శనివారం ఉదయం 10:30 గంటలకు కురవి రైతు వేదిక నందు మండలంలోని బి ఎల్ వోలకు ఎన్నికలపై శిక్షణ తహశీల్దార్ సయ్యద్ రెఫీజుద్దీన్ తెలిపారు. బిఎల్ఓలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## అతిధి అధ్యాపక దరఖాస్తు ఆహ్వానం

**మరిపెడ, జూలై 21(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులపై అతిధి అధ్యాపక నియామకం అర్హులైన వారికి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ఆర్ ప్రేమలత శుక్రవారం తెలిపారు ఖాళీగా ఉన్న పోస్ట్ వివరములు కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ అప్లికేషన్ 1 తెలుగు 1 ఇంగ్లీష్ 1 కామర్స్ 2 మొత్తం ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు ఈనెల 24 సాయంత్రం నాలుగు గంటల వరకు చేసుకోవాలని ఇంటర్వ్యూ తేదీ ఈనెల 25న కళాశాల లో ఉంటుందన్నారు అర్హతలు సంబంధించిన సబ్జెక్టులు 55 శాతం మార్కులు ఉండాలన్నారు పీజీ ఉత్తీర్ణత నెట్ సెట్ పీహెచ్డీ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు

## ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**కురవి జులై 21 (మనం న్యూస్) :** కొరివి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కొరవి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతూ ముందుకు సాగుతూ ఈమధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి పెట్టిన ఘనత మన మల్లికార్జున అదేవిధంగా దేశమంతా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుక బాగుండదు కీలక భూమిక పోషిస్తారని సోనియా గాంధీ తన మీద నమ్మకంతో ఒక దళిత వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పజెప్పడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకు వస్తేనే దళిత ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ కొరవి మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి వెంకన్న తరాల వీరభద్రం బీసీ సెల్ కురవి మండల అధ్యక్షులు చిన్నం గణేష్ కాంగ్రెస్ పార్టీ కొరవి గ్రామ సీనియర్ నాయకులు కామింగ్ల ఆనందం తరాల వీరన్న చిన్నం శ్రీను లింగ తండా సీనియర్ నాయకులు బానోత్ చిన్నబాబు మరియు తులసి తండా గ్రామ అధ్యక్షులు బాలాజీ నాయక్ లింగన్న నాయక్ శ్రీను నాయక్ అంగడి నరసయ్య దైద వీరయ్య గుమ్మల్ల శంకరయ్య పలువురు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు
### – రూ.9 వేల రూపాయల జరిమానా

**మరిపెడ, జూలై 21(మనం న్యూస్):** పోక్సో కేసులో నిందితుడికి 5 ఏళ్ళు జైలు, 9వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపుల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్ మహబూబాబాద్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలం పడమటి గూడెం గ్రామానికి పవన్ కుమార్ అనే నిందితుడు మరిపెడ మండలంలోని ఓ పాఠశాల విద్యార్థిని అపహరించడం తో బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ కేసు మహబూబాబాద్ కోర్టు వారు విచారణ జరిపి నిందితుడిపై నేరం రుజువు కావటంతో సదరు వ్యక్తి కి 5 ఏళ్ల జైలు శిక్ష తో పాటు 9000 వెల రూపాయల జరిమానా విధించినట్లు మరిపెడ ఎస్ ఐ పవన కుమార్ తెలిపారు.